కర్నూలు । నంద్యాల
వార్త
18 డిసెంబర్ 2025 గురువారం పేజీలు 4


# రోడ్డు ప్రమాదాల నివారణకు స్టాప్.. వాష్ అండ్ గో..

**కర్నూలు డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు రాత్రి, తెల్లవారు జామున తిరిగే వాహనాలలో సరైన భద్రతా చర్యలు, జాగ్రత్తలు పాటించాలని కర్నూల్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవర్‌ల లైసెన్సుల వంటి భద్రతా ప్రమాణాలను పరిశీలిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు కర్నూలు పోలీసులు భారీ వాహనాలకు స్టాప్ వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జిల్లా లో ఆదోని, పత్తికోండ, ఎమ్మిగనూరు, కర్నూలు సబ్ డివిజన్ లలో హైదరాబాద్ బెంగుళూరు, హైదరాబాద్ - చైన్నె ల నేషనల్ హైవే - 40, నేషనల్ హైవే - 44 ల లో



లారీలు, ప్రవేట్ ట్రావెలింగ్ బస్సులు, ఆర్టీసి బస్సులు, కార్లు, మినీ వ్యాన్లు, లగేజీ బొలేరోలను పోలీసులు ఆపి ఆ డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపిస్తున్నారు. వాహనాలను అతి వేగంతో నడపకుండా, రాంగ్ రూట్ లో వెళ్ళకుండా, పరిమితికి మించి ప్రయాణీకులకు ఎక్కించుకునే డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు తెలియజేశారు.



# ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం..
# పకడ్బందీ అమలు చేయాలి..!

**బాధిత కుటుంబాలకు పరిహారం వేగంగా అందాలి**
**కేసుల దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలి**



**కర్నూలు, డిసెంబర్ 17, ప్రభాతవార్త :** ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధిత కుటుంబాలకు పరిహారం, ఉపాధి, ఇంటి స్థలం సహా అర్హత కలిగిన అన్ని ప్రయోజనాలను ఆలస్యం లేకుండా మంజూరు చేయాలని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీలపై ఎలాంటి దౌర్జన్యాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఏ ఘటన జరిగినా చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెల ఖచ్చితంగా సివిల్ రైట్ డే నిర్వహించేలా కర్నూలు, పత్తికొండ, ఆదోని ఆర్డీఓలు చర్యలు తీసుకోవాలని సూచించారు. డీఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ 2013 నుంచి 2025 వరకు పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను పోలీసు అధికారులతో సమీక్షించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని తెలిపారు. ఉద్యోగాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ బాధితులకు త్వరితగతిన నియామకాలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పెండింగ్‌లో ఉన్న 152 మంది బాధితులకు ఎఫ్ఐఆర్, ఛార్జ్ షీట్ దశల వారీగా మంజూరయ్యే మానిటరీ రిలీఫ్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారిక అధికారి బి. రాధిక, అక్టోబర్ 3, 2025న జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన అంశాలపై అధికారులు తీసుకున్న చర్యలను వివరించారు. ఈ సమావేశంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, డివిఎంసీ సభ్యులు సురేంద్ర, సురేష్, వెంకట నాగరాజు యాదవ్, మాలతి, మధు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మా.. చల్లంగా చూడవమ్మా..!

**- కోసిగిలో అత్యంత వైభవంగా..**
**గ్రామ దేవత మారెమ్మ దేవర..!**



**కోసిగి, డిసెంబరు 17, ప్రభాతవార్త :** మండల పరిదిలోని కొల్మానపేట, దుద్ది, అగసనూరు, కందుకూరు గ్రామాల్లో గత కొన్ని సంవత్సరాల తరువాత గ్రామస్థులు ఉమ్మడిగా జరుపుకుంటున్న ఊరు దేవత మారెమ్మ దేవరను గ్రామ ప్రజలు అత్యంత వైభవంగా బుధవారం నిర్వహించారు. అమ్మా..అమ్మా..మాయమ్మా మమ్మును చల్లంగా చూడవమ్మా అంటూ మారెమ్మ దేవతకు జేజేలు పలుకుతూ సంబరాలు చేసుకున్నారు. ముఖ్యంగా ప్రతి ఇంటి నుండి ఒక కుంభంను తీసుకెళ్లి అమ్మ వారికి నైవేద్యం సమర్పించి భక్తి శ్రద్ధలతో పూజలను నిర్వహించారు. ఇక మహిళలు కలశాలలతో, ప్రమీదలు ఏర్పాటు చేసుకుని అమ్మవారికి హారతులను అందించారు. గ్రామంలో కుంభమేళను నిర్వహించి ప్రతి మహిళ తమ తలపై కుంభాలను తీసుకెళ్లి అమ్మవారికి అర్పించడం విశేషం..గ్రామాన్ని కాపాడాలని, ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, గ్రామానికి ఏలాంటి అరిష్టం జరుగకుండా చూడాలని, వేడుకున్నారు. ఈ దేవరలకు జిల్లా వైకాపా కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి ముఖ్యఅతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ మంజునాథ్ నేతృత్వంలో ఎస్ఐరమేష్ రెడ్డి పోలీసు బందోబస్తును నిర్వహించారు. అనంతరం బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.





# పి..4 తో అభివృద్ధి..!

**నందికొట్కూరు, డిసెంబరు 17, ప్రభాతవార్త:** : పి..4తో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. బుధవారం ఎంపిడివో కార్యాలయ ప్రాంగణంలో ఏరా ్వటు చేసిన పి..4 యాక్షన్ ప్లాన్ (ఎమ్మెల్యే) కార్యాలయయాన్ని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి ప్రారంభించారు, అనంతరం ప్రత్యేక అధికారి నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు నియోజక వర్గం అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ఎంతో కాలంగా దెబ్బతిని ప్రమాద కరంగా మారిన నందికొట్కూరు పగిడ్యాల రోడ్డు ఏర్పాటుకు రూ.4 కోట్లు మంజూరు చేశారని త్వరలో పనులు ప్రారంభమవుతాయని, మిడుతూరు ఎత్తిపోతల పథకం, పోతిరెడ్డిపాడు వద్ద చాబోలు, పోతులపాడు రోడ్డు రూ.4 కోట్లతో బీటి రోడ్డు మంజూరు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో పిజెఆర్ఎస్ ద్వారా పలు సమస్యలు పరిష్కారించడం జరిగిందన్నారు. రాష్ట్రానికి ఓ విజన్ కలిగిన నాయకుడు సి.ఎం.గా ఉండడంతో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్నదని, గూగల్ ఏర్పాటుతో ఎంతో మందికి ఉద్యోగవకావాలు వస్తాయని, కొలను భారతి, సంఘమేశ్వరం, రోళ్ళపాడు వన్యప్రాణి సంరక్షణా కేంద్రాన్ని టూరిజం కేంద్రాలుగా ఏర్పాటుకు సి.ఎం.దృష్టికి తీసుకెళుతామని, ఇప్పటికే కొలనుభారతి క్షేత్రాన్ని..

2లో



# ఆదోని మున్సిపాలిటీలో..
# పరుగులు పెడుతున్న అభివృద్ధి.

**ఆదోని డిసెంబర్ 17 ప్రభాతవార్త :**



ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 17,18 వార్డుల్లో దాదాపు 35లక్షల రూపాయల వ్యయంముతో సిసి రోడ్లు, బిసి డ్రైనేజీల నిర్మాణం కోసం ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ కార్యక్రమం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను ఎన్నికల సందర్భంగా ఇందిరానగర్ కాలనీకి ప్రచారానికి వచ్చినప్పుడు ఇక్కడి ప్రజలందరూ అడిగింది మూడే మూడు సమస్యలు అందులో మొదటిది రోడ్లు డ్రైనేజీలు రెండు త్రాగి నీటి సమస్య, మూడు విద్యుత్ సమస్య గత వారములో విద్యుత్ సమస్యకు పరిష్కారం చూపుతూ రెండు కొత్త ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేసి 48 కొత్త స్థంభాలు ఏర్పాటు చేసి కరెంట్ సమస్యను పరిస్కరించడం జరిగిందని అలాగే ఈరోజు 35 లక్షల వ్యయముతో రోడ్లు డ్రైనేజీలతో పాటుగా త్రాగునీరు సమస్య పరిష్కారం కొరకు కొత్త పైపులైన్ ఏర్పాటు పనులను కూడా ఈరోజు ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వివరించారు. ఈ కార్యక్రమములో చైర్మన్ లోకేశ్వరి, కౌన్సిలర్లు చలపతి, చిన్న మున్సిపల్ కమిషనర్ కృష్ణ, డిఈలు రామమూర్తి, రాజశేఖరరెడ్డి, తో పాటు బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు కునిగిరి నీలకంత, ఆదోని బిజెపి పార్టీ కో కన్వీనర్ నాగరాజు గౌడ్, మాజీ జిల్లా ప్రధానకార్యదర్శి ఉపేంద్ర, వెల్లాల మధుసూధనశర్మ, బోయ చంద్ర, మొదలైన నాయకులు కార్యకర్తలు పెద్దయెత్తున పాల్గొన్నారు..

# ఉనికిని కాపాడుకోవడానికే.. కోటి సంతకాల డ్రామా..!

**నంద్యాల, డిశంబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో ప్రజల తిరిస్కరణకు గురి అయిన వైసిపి పార్టి కేవలం తన ఉనికిని కాపాడు కోవడానికే కోటి సంతకాల డ్రామా ఆడుతున్నారని రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్నారు. బుదవారము సచివాలయంలో తన బ్లాక్ నుండి పోన్ ప్రభాతవార్త ప్రతినిధితో పోన్‌లో మాట్లాడుతూ వైసిపిని పార్టి 2024 ఎన్నికల్లో ఘోరంగా ప్రజలు తిరస్కరించారు. 151నుండి నుండి 11 సీట్లకు పరిమితం చేయడం జరిగిందని చెప్పారు. ప్రజలు బుద్ది చెప్పినా ఇంకా ఆ పార్టికి నాయకులకు బుద్ది రాలేదా.. అంటు వ్యంగ్యాశ్రాలు సందించారు. మెడికల్ కాలేజిని పిపిపి పద్దతిని మన రాష్ట్రమే కాదు కేంద్రము కూడా అవలంబిస్తున్నది చెప్పారు. ముఖ్యంగా కాలేజిలను పిపిపి పద్దతిని చేపట్టిన కూడా కాలేజిలు ప్రభుత్వం కళాశాలల పేరుతో నడుస్తాయన్నారు. మెడికల్ కాలేజిల



నిబందనలు కూడా రాష్ట్ర ప్రభుత్వమే నిర్దేశిస్తుందని 70శాతము మందికి ఎన్టీఅర్‌వైద్య సేవలు అయా కాలేజిలో అందుతాయన్నారు. సీట్లు కూడా పెరుగుతాయని అయన చెప్పారు. గత ప్రభుత్వం తమ విలాసాల కోసం 500కోట్లు ఖర్చు చేసి రుషికొండ మీద ప్యాలెస్ నిర్మించి డబ్బులను వృదాచేశారని అరోపించారు. అదే డబ్బులు ప్రభుత్వంనకు మిగిలి ఉంటే రెండు మెడికల్ కాలేజిల నిర్మాణము చేపట్టేవారమని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా పిపిపి కింద ప్రాజెక్టులు చేపడతోందన్నారు, విమర్శలు చేస్తే మేము భయపడేది లేదన్నారు. వాస్తవాలన్నీ ప్రజలకు వివరించాలని మా నాయకుడు చంద్రబాబు నాయుడు అదేశాలు జారీ చేవారన్నారు. రోడ్డలను పిపిపి పద్దతి ద్వారానే నిర్మిస్తున్నాము కాని అవి ప్రవేటు వ్యక్తులది అయి పోతుందా అంటు ప్రశ్నించారు. గతంతో వారు చేసిన తప్పులు అప్పులు చాలా ఉన్నాయని జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో గతంలో వైసిపి నాయకులు ఉండేవారని అరోపించారు. అత్యదికవడ్డీలకుఅప్పులు తెచ్చారని 13,14 శాతము వడ్డీలతో అప్పులు తెచ్చారన్నారు. అందుకు ప్రజల్లో తమ పార్టి ఉనికి కోల్పోతుందని ఏదో ఒకటి చూపించి దాని ద్వారా ప్రజల మద్యకు వెళ్లాలని తపన తప్ప చేసి ఒది శూన్యమన్నారు. వారికి ప్రజలు ఇచ్చిన తీర్పు ఎంతనో ఇంకా తెలుసుకోకుండా అనాలోచిన చర్యలకు పూనుకుంటున్నారని కేవలము ఉనికిని కాపాడు కోవడానికే ఈకోటి సంతకాలు జపం చేస్తున్నారని అరోపించారు.

# అభివృద్ధి పనుల్లో.. జాప్యం తగదు

**: నిర్దేశిత గడువులోపు పనులు పూర్తి కావాలి ..**
**: రూ.25 కోట్ల అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష : పి.విశ్వనాథ్**

**కర్నూలు డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి :** నగరంలోని 52 వార్డుల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువుల్లోపు పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. బుధవారం ఆయన రూ. 25 కోట్ల అభివృద్ధి పనుల పురోగతిని, వార్డుల వారీగా సమీక్షించారు. రూ. 23 కోట్లు సాధారణ నిధులతో, రూ. 1.50 కోట్లు 15వ ఆర్థిక సంఘం నిధులతో, రూ. 60 లక్షలు ఎన్‌క్యాప్ నిధులతో జరుగుతున్న పనులపై కమిషనర్ పురోగతి వివరాలు తెలుసుకున్నారు. పనుల నాణ్యత, వేగం, పర్యవేక్షణపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అవసరమైన చోట గుత్తేదారులపై ఒత్తిడి పెంచి, జాప్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనులు జరగాలని ఆయన స్పష్టం చేశారు.



# లైంగికదాడి కేసులో
# ఏడు సంవత్సరాలు జైలుశిక్ష

**- రూ.50 వేలు జరిమాన**

**నంద్యాల, డిసెంబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ఓ మైనర్ బాలికపై లైంగికదాడి కేసులోని ముద్దాయికి ఏడు సంవత్సరాలు జైలుశిక్ష మియు రూ. 50 వేలు జరిమాన విధించిన న్యాయస్థానం. 25.04.25న సాయంత్రం నంద్యాల మండల పరిధిలోని రైతునగరం సమీపంలోని సైజిత్ కాలనీ అవుట్‌ఫీల్డ్స్ లో సుమారు ఏడు సంవత్సరాలు వయసు గల మైన్ బాలికపై లైంగిక దాడి జరిగిన సంఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనపై హేమేంద్ర అను వ్యక్తి వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేయగా అదే రోజున నంద్యాల తాలుకా పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ జి. ధనమ్మ కేసు నమోదు చేశారు. సదరు కేసును నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి అల్ఫోన్స్ దర్యాప్తు చేపట్టి ఫోక్సో కోర్టు కర్నూలు నందు చార్జ్‌షీట్ దాకలు చేశారు. సదరు కేసుపై నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్‌షోఆణ్, ఏఎస్పీ ఎం.జావళి ఆల్ఫోన్స్, నంద్యాల తాలుకా ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో హెడ్‌కానిస్టేబుల్ సంజీవరాయుడు సాక్షాదారాలను కోర్టుకు సమర్పించారు. స్పెషెల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఫోక్సో కోర్టు సి.వి. శ్రీనువాసులు వాదనలు వినిపించగా జిల్లా మరియు సెషన్స్ జడ్జి ఫోక్సో కోర్ట్ ఈ.రాజేంద్రబాబు విచారణ అనంతరం నేరం ఋజువు కావడంతో ముద్దాయికి ఏడు సంవత్సరాలు జైలుశిక్ష మరియు రూ. 50 వేలు జరిమాన, ఒక లక్ష రూపాయలు పరిహారం బాధిత మైనర్ బాలికకు ఇవ్వాలని కోర్టు తీర్పు ఇవ్వడమైంది.



# పల్స్ పోలియోను.. విజయవంతం చేయాలి

**: ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి**
**: జిల్లావ్యాప్తంగా 1,600 పోలియో బూతులు ఏర్పాటు**



**కర్నూలు, డిసెంబర్ 17, ప్రభాతవార్త :** డిసెంబర్ 21వ తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా సమన్వయంతో, సమర్థవంతంగా అమలు చేసి వందశాతం చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సంబంధిత అధికారులతో కలిసి జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో డిసెంబర్ 21న మొత్తం 3 లక్షల 52 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా అమలు చేసేందుకు జిల్లావ్యాప్తంగా 1,600 పోలియో బూతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో గ్రామీణ ప్రాంతాల్లో 1,180 బూతులు, పట్టణ ప్రాంతాల్లో 420 బూతులు, 52 ట్రాన్సిట్ పాయింట్లు, 63 మొబైల్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే డిసెంబర్ 22, 23 తేదీల్లో ఇంటింటి సర్వే నిర్వహించి పోలియో చుక్కలు వేయేందుకు 5 లక్షల 14 వేల ఇళ్లను లక్ష్యంగా నిర్ణయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రజలందరూ బాధ్యతగా సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతానికి వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఐసిడిఎస్, మున్సిపల్, పంచాయితీ రాజ్, రెవెన్యూ, విద్యా శాఖల మధ్య సమన్వయం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం. భాస్కర్, డీఐఓ డాక్టర్ ఉమతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాల మేరకు..
# అంతర్జాల విధానం

**: ఈఓ శ్రీనివాసరావు**

**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబరు17, ప్రభాతవార్త :**



ఏపి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకే శ్రీశైలదేవస్థానం అంతర్జాలం టికేట్ల విధానాన్ని అమలు పరచడం జరుగుతుందని శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు స్పష్టం చేసారు. బుదువారం నాడు పరిపాలన భవన సమావేశ భవనంలో అన్నిశాఖల ఆధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఆన్‌లైన్ ద్వారా భక్తులకు శ్రీస్వామివారి స్పర్శ దర్శనం, అతిశీఘ్రదర్శనం టికేట్లను అందుబాటులో ఉంచడం జరిగిందని చెప్పారు. అదే విధంగా భక్తులు శ్రీస్వామివారి ఆర్జిత గర్భాలయ అభిషేకం, కుంకుమార్చన, గణపతి హోమం, రుద్రహోమం తదితర సేవా టికేట్లను ఆన్‌లైన్ ద్వారా పోందవచ్చునని అన్నారు. అదే విధంగా వసతిని కూడా ముందస్తుగా అంతర్జాలంలోనే రిజర్వ చేసుకోవచ్చునని పేర్కన్నారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ 9552300009 ద్వారా కూడా 14 సేవలను అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దేవస్థానం అందిస్తున్న ఆన్‌లైన్ సేవలను భక్తులు విరివిగా వినియేగించుకోవాలని కోరారు. టికేట్లు పోందిన భక్తులు పొందుపరచబడిన సమయంలో మాత్రమే స్పర్శదర్శనం కల్పించబడుతుందన్నారు.



# బాంబ్ డిస్పోజల్ టీంకు రెండు రోజుల రిఫ్రెష్‌మెంట్ కోర్సు

**: జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**

**నంద్యాల, డిసెంబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి:** స్థానిక జిల్లా పోలీసు కార్యాలయం నందు బీడి టీం(బాంబ్ డిస్పోజల్) సంభంధించి రెండు రోజుల రిఫ్రెష్‌మెట్ కోర్స్‌ను జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ప్రారంభించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతు ఇందులో బీడి టీం సభ్యులకు ఆధునిక సాంకేతికతలు, బాంబు డిటెక్షన్ మరియు డిస్పోజల్ పద్దతులపై శిక్షణలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొంధించుకోవాలన్నారు. పోలీసు బాంబ్ డిటెక్షన్ టీమ్ ముఖ్యమైన బంధోబస్తులలో భద్రతా తనిఖీలకు కీలక పాత్ర పోషిస్తుంది. వివిఐపి, వివిపి సంధర్శనలు పెద్ద సమావేశాలు, మతపరమైన కార్యక్రమాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు



చోటు చేసుకోకుండా యాంటీ సబోటేజ్ చెక్‌లు చేస్తాయి. అనుమానాస్పద వస్తువులు బ్యాగులు లేదా ఐఈడిలను తనిఖీ చేసి ప్రజలను రక్షిస్తాయని ఎస్పీ తెలిపారు. స్నిఫర్ డాగ్స్, మెటల్ డిటెక్టర్లు, ఎక్స్..రే స్కానర్లతో రోప్ పార్టీలు ఏర్పాటు చేసి మార్గాలు, వేదికలను తనిఖీలు చేస్తాయి. ఈ బృందాలుల ఉగ్రవాద బెదిరింపులకు నివారించడం, ప్రజా జీవన ఆస్తులను కాపాడటం వంటి లక్ష్యాలతో ఏర్పాడ్డాని, తెలుపుతు ఇలాంటి రిఫ్రెషర్ కోర్స్‌లు పోలీసు డిపార్ట్‌మెంట్‌లో క్రమం తప్పకుండా నిర్వహించడం జరుగుతుందనానరు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు బాబు, మంజునాథ్, సురేష్‌బాబు, మరియు బాంబు డిటెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణను అడ్డుకుందాం..!

## - సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.సుదర్శన్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజయ్‌బాబు




**ఆదోనిలీగల్, డిసెంబరు 17, ప్రభాతవార్త;** ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేయడమనేది కూటమి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయమని, వెంటనే మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుందామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.సుదర్శన్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజయ్‌బాబు పేర్కొన్నారు. బుధవారం భీమాస్ మీటింగ్ హాల్‌లో ఆదోని సీపీఐ పట్టణ ప్రజా సంఘాల సమావేశానికి సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి రమేష్‌కుమార్ అధ్యక్షత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయగా, వాటిలో 7 మెడికల్ కాలేజీలను పూర్తి చేయాల్సిన బాధ్యతను విస్మరించి, ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం పేరుతో ప్రైవేట్ పరం చేయాలని చూడడం దారుణమన్నారు. ప్రభుత్వం మ ఎడికల్ కాలేజీలు అంటే పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ఫీజులతో వైద్య విద్య, ఉచిత లేదా తక్కువ ఖర్చుతో వైద్యం అందుతుందని ప్రజలు, విద్యార్థులు భావిస్తారన్నారు. అలాంటి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసేందుకు కూటమి ప్రభుత్వం పూనుకోవడం బాధాకరమన్నారు. ఇది ప్రజా ఆరోగ్య వ్యవస్థ ఉ నిర్వీర్యం చేసే విధానం అని చెప్పారు. అన్నివర్గాల వారు, ప్రజా సంఘాల నాయకులు ఏకమై మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుందామని పిలుపునిచ్చారు. ఈనెల 18వ తేదీన మెడికల్ కాలేజీల వద్ద చేపట్టే ధర్నాలో ప్రజా సంఘాల నాయకులు, అన్నివర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, డీహెచ్‌పీఎస్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు వెంకన్న, బసాపరంగోపాల్, విజయ్‌కుమార్, సీనియర్ నాయకులు హనుమప్ప, లింగప్ప, రామకృష్ణ, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుడు ఆత్మహత్య - కేసు నమోదు

**బేతంచెర్ల, డిసెంబరు 16, ప్రభాతవార్తః**

మండల పరిధిలోని ఎంబాయి గ్రామానికి చెందిన బోయ రాముడు (71) అనే వృద్ధుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారని కుతూరు లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎఎస్ఐ వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. గత కొంతకాలంగా ఒంటరి తనాన్ని భరించలేక జీవితంపై విసుగుచెందిన పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

# నీలి షికారి పేటలో అభివృద్ధి పనులు చేపట్టాలి

**నందికొట్కూరు, డిసెంబరు 17, ప్రభాతవార్త :**



మున్సిపాల్టి పరిదిలోని నీలి షికారిపేట ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, వారిని పాలకులు విస్మరించారని సిపిఐ(ఎం.ఎల్) లిబరుషన్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పిక్కిలి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం కాలనీలో పర్యటించి స్తానికులతో ఆయన మాట్లాడుతు మున్సిపాల్టి ఏర్పడి 10 ఏళ్ళు గడిఇన కాలనీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, కనీస మౌలిక వసతులు రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు, మంచి నీటి సౌకర్య లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అయిన పాలకులు గాని అధికారులు గాని పట్టించుకోవడంలేదని, కేవలం ఓట్ల సమయంలో మాత్రమే మా కాలనీకి నాయకులు వస్తారని స్తానికులు ఆరోపించారు. నీలి షికారి వారిలో చాల మంది చదువుకొని, ఉపాధి లేక దిక్కు తోచని స్థితిలో ఉన్నారని కావున ప్రభుత్వం వెంటనే స్పందించి మౌలిక వసతులు కల్పిస్తు వారికి ఉపాధి చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాటేపోగు సామన్న, ఎస్.బీబీ, ముర్తుజాబీ, షికారి మధు, చంద్రమౌళి, శాంతమ్మ, కమ్మూరు, జయతి తదితరులు పాల్గొన్నారు.

# పి..4 తో అభివృద్ధి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** శ్రీశైలం దేవస్థానంలో కలుపడం జరిగిందని సీనియర్ నాయకులు మాండ్ర శివానందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డిడివో అన్వర్‌బేగం, ఎంపిడివోలు సుబ్రమణ్యం శర్మ, దశరథరామయ్య, మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి, తహాసిల్దార్ శ్రీనువాసులు, వివిధ శాఖల మండల అధికారులు, మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ ఇన్‌చార్జ్ రవికుమార్, బిజెపి నాయకులు చల్లా దామోదర్‌రెడ్డి, మానపాటి శ్రీనివాసగౌడ్, సింగిల్ విండో చైర్మన్లు హరిసర్వోత్తమరెడ్డి, ముర్తుజావలి, కౌన్సిలర్లు బాస్కర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతులకు చేరువలో వ్యవసాయ అధికారులు



**దేవనకొండ, డిసెంబరు 17, ప్రభాతవార్త;** పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతులకు చేరువలో వ్యవసాయ అధికారులు ఉన్నారని, రైతులకు ఎల్లప్పుడూ సేవలందిస్తున్నారని పత్తికొండ ఏడీఏ మోహన్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని నెల్లిబండ గ్రామంలో ఏఓ ఉషారాణి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. పత్తికొండ ఏడీఏ మోహన్ విజయ్‌కుమార్ పాల్గొని రైతులకు మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణ చర్యలను వివరించారు. మొక్కజొన్నకు కత్తెర పురుగు తాకిడి ఎక్కువగా ఉందని, జీవ ఆధారిత నియంత్రణ ప్రారంభ దశలోనే నీమా ఆయిల్ 1500-300 పీపీఎం 5 మి.లీ./లీటర్ నీటికి అజాడిరాక్టిన్ 0.15/0.3 శాతం పిచికారి చేయాలన్నారు. రసాయన పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలన్నారు. రైతులకు చేరువలో వ్యవసాయ అధికారులు ఉంటారని, ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ఈ కారర్రకమంలో ఏఈఓ మల్లికార్జున, ఎంపీఈఓ రఫీ, రైతులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐని కలిసిన టీడీపీ నాయకులు

**మద్దికెర, డిసెంబరు 17, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన మద్దికెరకు నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కుమారి హరితను బుధవారంనాడు మండల టీడీపీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిశారు. గ్రామంలో ప్రజలు శాంతియుతంగా జీవించాలని ఆమె సూచించారు. ఎస్ఐను కలిసిన వారిలో జెడ్పీటీసీ రాజన్న, టీడీపీ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, భీమరాజు, టైలర్ హరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంచాలమ్మ, మారికాంబదేవి దేవర ఉత్సవాలు



**మంత్రాలయం, డిసెంబరు 17, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మంత్రాలయంలో వెలిసిన గ్రామదేవత మంచాలమ్మ, మారికాంబదేవి, దేవమ్మదేవి దేవర ఉత్సవాలను గ్రామస్తులు బుధవారం ఘనంగా నిర్వహించారు. దేవరను పురస్కరించుకుని మంచాలమ్మదేవికి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అలాగే పాత ఊరిలో వెలిసిన మారికాంబదేవి, దేవమ్మదేవికి ఆలయ అర్చకులు తెల్లవారుజామున నుంచి పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. గ్రామస్తులు వివిధ రకాల పిండి వంటలు చేసి మహిళలు కుంభాలతో మారికాంబదేవి ఆలయానికి చేరుకుని పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. దేవర సందర్భంగా మంచాలమ్మ, మారికాంబ, దేవమ్మ, ఆలయానికి విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

# మంత్రాలయం నూతన ఎస్ఐగా మల్లికార్జున బాధ్యతల స్వీకరణ

**మంత్రాలయం, డిసెంబరు 17, ప్రభాతవార్త;**



మంత్రాలయం పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా ఎస్.మల్లికార్జున బుధవారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా సీఐ రామానుజులును మర్యాద పూర్వకంగా కలిశారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐకు మంత్రాలయంలో గతంలో నమోదై పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని, గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని, శాంతిభద్రతలను కాపాడాలని ఆదేశించారు. మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ట్రాఫిక్ సమస్య లేకుడా తగిన చర ్లయయు తీసుకోవాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ముందస్తగా గ్రామాల్లో ఉన్న చెడు నడత గల వారిని గుర్తించి కౌన్సెలింగ్ ఇవ్వాలని సీఐ ఎస్ఐకు ఆదేశించారు.

# వైఎస్సార్సీపీ కార్యకర్త గృహాన్ని ప్రారంభించిన వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు

**మంత్రాలయం, డిసెంబరు 17, ప్రభాతవార్త;**



మండలంలోని బూదురు గ్రామంలో వైసీపీ కార్యకర్త ఆర్.సైలిస్, హుసేనమ్మ దంపతులు నూతనంగా నిర్మించిన గృహాన్ని బుధవారం వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వై.ప్రదీప్ రెడ్డికి గ్రామ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనను కార్యకర్త శాలువా కప్పి గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బూదూరు లక్ష్మీనారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, జక్కయ్య, లక్ష్మన్న, వెంకటరెడ్డి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# చెంచు గిరిజన విద్యార్థులకు సహాయం అందించడమే ఆశయం

**: ఆత్మకూరు మాజీ మున్సిపల్ చైర్మన్ శివపురం, నూర్ మహమ్మద్ అమలాపురం చెంచు గిరిజన పాఠశాలలు ఉచితంగా నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ : చెంచు గిరిజన విద్యార్థులకు అండగా నిలిచిన మాజీ మున్సిపల్ చైర్మన్ మానవత్వంతో చేయూతను అందించిన దాత**

**ఆత్మకూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**



విద్యా అక్షరాలతో ఎన్నో శిఖరాలు చేరుకొని చీకటి జీవితంలో నలుగుతున్న విద్యార్థిని విద్యార్థులకు తమ వంతు ప్రోత్సాహం అందించడమే నా ఆశయం అని అడవిలో నివసిస్తూ విద్యా పేరుతో సమాజంతోపాటు పోటీ పడుతున్న చెంచు గిరిజన విద్యార్థులకు మానవత దృక్పథంతో తోచినంత సహాయం అందించడమే లక్ష్యమని ఆత్మకూరు మాజీ మున్సిపల్ చైర్మన్ శివపురం నూర్ మహమ్మద్ అన్నారు బుధవారం మండల పరిధిలోని అమలాపురం చెంచు గిరిజన పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ. చెంచు గిరిజన గూడేలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహం అందించడంలో ముందుంటానని అన్నారు కష్టపడి చదివితే ఇష్టపడే ఉద్యోగంలో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని అన్నారు రాబోయే భవిష్యత్తులో నల్లమల్ల చెంచు గిరిజన విద్యార్థులు దేశానికి ఆదర్శంగా నిలుస్తారని తెలియజేశారు దాతల సహకారంతో మానవత్వం చాటుకుంటే చెంచు గిరిజన విద్యార్థుల భవిష్యత్తు తీర్చి దిద్దిన వారు అవుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శశికళ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి, ఎం జాకీర్ హుస్సేన్, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, మహబూబ్ బాషా, పాల్గొన్నారు

# ఘనంగా పెన్సనర్ల దినోత్సవ వేడుకలు

**నందికొట్కూరు, డిసెంబరు 17, ప్రభాతవార్త:**



పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం నందు బి.నారాయణ అధ్యక్షతన బుధవారం పెన్సనర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా ట్రెజరీ ఆఫీసర్ లక్ష్మిదేవమ్మ, నందికొట్కూరు సబ్ ట్రెజరీ ఆఫీసర్ ఎం.రాజు, ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘం తాలుకా అధ్యక్షుడు నరసరాజు, ముందుగా డి.ఎస్.సకార రిటైర్డ్ ఐఎఎస్ ఆఫీసర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం కొత్తగా చేరిన శాశ్వత మెంబర్లకు మరియు 1952లో జన్మించిన విశ్రాంత ఉద్యోగులకు సన్మానం చేశారు. సెక్రటరీ జి.ఈశ్వరయ్య వార్షిక నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కారించాలని వారు కోరారు.

# ఘనంగా పెన్స్‌న్‌దారుల దినోత్సవం

**పత్తికొండ, డిసెంబరు 17, ప్రభాతవార్త:**




పట్టణంలోని టి.టి.డి. కళ్యాణ మండపంలో రాష్ట్ర అధ్యక్షులు టి.ఎం.డి.హుసేన్ అధ్యక్షతన పెన్స్‌న్‌దారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎస్.టి.వో.అధికారి ఉమాదేవి, తహాసిల్దార్ హుస్సేన్, పెన్స్‌న్‌దారుల సంఘం ఆర్గనూజేషన్ సెక్రటరీ అబ్దుల్ నజీర్, కరీం, స్టేట్ బ్యాంక్ మేనేజర్ జానకిరాముడు హాజరయ్యారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు రిటైర్మెంట్ అయిన ప్రతి ఉద్యోగి పెన్సన్ తమ హక్కు అని వారన్నారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా మా పెన్సన్ మాకు ప్రతి నెల ఒకటవ తేదీన అందజేయాలని వారు తెలిపారు. అలాగే తమకు రావాల్సిన బెనిఫిట్ లను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయకూడని, ప్రజల కోసం 62 సంవత్సరాలు సేవలంధించి రిటైర్డ్ అయిన తరువాత వాళ్ళకు రావలసిన బెనిఫిట్స్ వెంటనే అంధించాలని వారు కోరారు. ఎన్జీవో నాయకులు సాయిబాబా, రమేష్‌బాబు, సుశీలమ్మ, సురేంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

# సీజన్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి

**పత్తికొండ, డిసెంబరు 17, ప్రభాతవార్త:**




ప్రతి ఒక్కరు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలని డాక్టర్. గౌసియా బేగం తెలిపారు. బుధవారం స్తానిక బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఉద్దేశించి ఆమె మాట్లాడుతు విద్యతో పాటు ఆరోగ్యం కూడా కాపాడుకోవాలని, సీజనల్ వ్యాధులు వల్ల అంటూ వ్యాధులు చర్మవ్యాధులు పట్ల జాగ్రత్తలు పాటించాలని ఆమె విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో గజ్జి,చర్మవ్యాధులు, జ్వరాలు, జలుబు,దగ్గు ఇలాంటి వ్యాధులు వివిధ రకాల వ్యాధుల నివారణకు పరిశుభ్రత, మంచి దుస్తులు, భోజనం చేసే సమయంలో చేతులు శుభ్రం చేసుకోవాలి అని పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం రోజు 30 నిమిషాలు పాటు శాసమించా యాస ఉంచుకోవాలని చదువు కూడా బాగా చదువు కోవచ్చునని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# నిప్పంటించుకొని వ్యక్తి ఆత్మహత్య

**కొత్తపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్తః**

ఇంట్లో ఉన్న దస్తులు, ఇతర వస్తువులకు నిప్పంటించుకొని ఆ మంటల్లోపడి ఓ వ్యక్తి ఆత్మహత్యచేసుకున్న సంఘటన మండల పరిధిలోని గువ ్వలకుంట్ల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ జయశేఖర్ తెలిపిన వివరాల మేరకు దేవదాసు (41) కొన్ని సంవత ్సరాల నుంచి వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వాటి చికిత్స కోసం పొలం సాగుకోసం అప్పులు చేశారు. ఏటకేట అప్పులు పెరుగుతుండడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఏవరు లేని సమయంలో ఇంటి తలుపులు వేసుకొని వస్తు సామాగ్రి దస్తులకు, నిప్పు పెట్టుకున్నారు. బయట నుండి మంటలు గమనించిన స్థానికులు తలుపులు తెరిచేసరికి మంటలో ్ల కాలిపోయి మృతిచెందారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. మృతుడి అన్న పుల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తపల్లె ఎస్ఐ జయశేఖర్ తెలిపారు.

# వెలుగోడులో మండల స్థాయి సైన్స్‌ఫేర్

**వెలుగోడు, డిసెంబరు 17, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాలించార్జ్ ప్రధానోపాధ్యాఉలు సయ్యద్‌మొయిద్దీన్ ప్రారంభించారు. విజ్ఞాన శాస్త్రం ఉపాధ్యాయురాలు షహనాజ్ బేగం ఆధ్వర్యంఓ నిర్వహించిన ఈ సైన్స్ ఫెయిర్‌లో మండలంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు విన్నూత్నమైన సైన్స్ ప్రయోగాలు, నమూనాలను ప్రదర్శించారు. నిత్య జీవితంలో విజ్ఞాన శాస్త్రానికి ఉన్న ప్రాముఖ్యతను తెలియజేసేలా విద్యార్థులు రూపొంధించిననమూనాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకతను పెంపొంధించడంలలో దోహదపడుతుంతదని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ ఫెయిర్‌లో ప్రతిభ కనబర్చిన ఆదర్శ పాఠశాలలకు చెందిన విద్యార్తులు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఓసా సభ్యులు సుల్తాన్ మోహిద్దీన్, ఉపాద్యాయలు శేషాయనశర్మ, జీవి సుబ్బయ్య, కె.వెంకటేశ్వరరెడ్డి, సుబ్రమణ్యం, వేణుగోపాల్, శ్రీనువాసులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ

**ఆస్పరి, డిసెంబరు 17, ప్రభాతవార్త:**



మండల పరిదిలోని శంకరబండ గ్రామం సమీపంలోని రామతీర్థ క్షేత్రంలో శ్రీగాయత్రి మాత ఆలయం ఆవరణంలో బుధవారం శ్రీఅయ్యప్పస్వామి భక్త బృందం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీఅయ్యప్పస్వామి పడిపూజ నిర్వహించారు. గురుస్వాములు రూపామోహన్ స్వామి అయ్యప్ప ఆలయంలో ఉదయం అభిషేకం, 11.30 గంటలకు హోమము గణపతి హోమము, సుబ్రమణ్యంస్వామి హోమము, పూర్ణాహుతి నిర్వహిస్తారు,. 11.30 నుండి 12.30 వరకు పడిపూజ, భజన, అయ్యప్పస్వామి పాటలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. మహామంగళహారతి తదితర పూజ క్యాక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటలకు రామతీర్థం నుండి అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో కూర్చోపెటుకొని అయ్యు స్వాములు డప్పులతో పాటలు పాడుకుంటూ గ్రామ పురవీధులలో ఊరేగించారు. గ్రామమంతా అయ్యప్ప స్వామి, నామస్మరణతో గ్రామము మారుమ్రొగింది. అనంతరం భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ రామేశ్వర్‌రెడ్డి, సిఐ గంగాధర్, అయ్యప్ప స్వాములు బసవరాజు, ముత్యాలరెడ్డి, ప్రకాష్, శంకర్, నరేష్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం

**జూపాడుబంగ్లా, డిసెంబరు 17, ప్రభాతవార్త:**

మండల వ్యవసాయశాఖ అధికారి బి.కృష్ణారెడ్డి అధ్యక్షతన ఆత్మ భవన్‌లో మండ్లెం, 80..బన్నూరు గ్రామల రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధాన శాస్త్రవేత్తమరియు కో ఆర్డీనేటర్ ఏరువాక కేంద్రం కర్నూలు డాక్టర్.పి.సుజాతమ్మ హాజరయ్యారు. ఈ సంధర్భంగా రైతులకు రబీ పంటల యాజమాన్య మరియు చీడపీడల నివారణ గురించి మొక్కజొన్న, కంది, మినుము, మొదలగు పంటల గురించి వివరిస్తూ రైతులకు సందేహాలను నివృత్తి చేశారు. ఏవో మాట్లాడుతు మండలంలో అవసరమైన యూరియా మరియు ఇతర ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని మరియు ఖరీఫ్‌లో వేసిన కంది పంటను ప్రభుత్వం రూ.8 వేల మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాలు ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు రైతు భరోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ప్రతి రైతు రబీలో వేసిన తమ పంటను ఈ క్రాప్ బుకింగ్‌లో నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు అబ్దుల్లా, అమృత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



# సచివాలయ సిబ్బంది వచ్చామా..! పోయామంటే అసలు కుదరదు..!

**: ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఎవ్వరైనా విదులు నిర్వహించాలి : డిప్యూటీ మండల అభివృద్ధిఅధికారి అబ్బుర్ రహీం హెచ్చరించారు**



**పగిడ్యాల, డిసెంబర్ 17, ప్రభాతవార్త :** సచివాలయ సిబ్బంది వచ్చామా ..! పోయామంటే అసలు కుదరదనీ డిప్యూటీ మండల అభివృద్ధి అధికారి అబ్బుర్ రహీం అన్నారు. స్థానిక మండల అభివృద్ధి కార్యాలయ సమావేశభవనంలో బుధవారం కుటుంబసమగ్రసర్వేపై మండలంలోని ఆయా గ్రామసచివాలయాలలో పనిచేస్తున్న సిబ్బందికి ఏకీకృతసర్వేపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ ఎంపిడిఓ మాట్లాడుతూ సిబ్బంది సకాలంలో విదులకు కూడా రావడంలేదనీ ఉదయం 11గంటలకు వచ్చి 5గంటలకే ఇండ్లకు వెళిలపోతున్నారనీ ఉన ్నతాధికారుల దృష్టికి వెళ్లిందన్నారు. శిక్షణ కార్యక్రమంలో శ్రద్ధగావినాలనీ తెలియదా..! మేకు చెప్పెమాటలు వినకుండా గోలచేయడమేమిటనీ ప్రశ్నించారు. ఎందుకు విదులను సక్రమంగా నిర్వహించాలనీ బాధ్యత లేదా అనీ సచివాలయ సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. మీరు శ్రద్ధగా వింటున్నారాలేదా అనీ విలేఖర్లుకూడా వింటున్నారనీ పేపర్లలో వస్తుందనే విషమయం మరిచారాఅన్నారు. సక్రమంగావిదులు నిర్వహించనీ కారణంగా ఉన్నతాధికారులచేత ఛీవాట్లు తింటున్నామనీ పగిడ్యాల మండల సర్వేలో వెనకబడిందనీ కమీషనర్ అందరిముందు మందలించడంతో తలదించుకోవాలసిన పరిస్థితి నెలకొందన్నారు. అందరం సమన్వయంతో పనిచేస్తే సర్వే సకాలంలో పూర్తిచేయవచ్చన్నారు. ఇంటిపన్ను 25శాతంకూడా పీఎస్‌లు చేయకుంటే ఇబ్బందిపడతారన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యంపై దృష్టిసారించాలనీ, గ్రీన్ అంబాజిడర్స్ లేకుండా నియమించుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమపథకాల లక్ష్యాలను పెంచడానికి కుటుంబప్రయోజన నిర్వాహణ వ్యవస్థను అభివృద్ధిచేయుటకు ఏకీకృత కుటుంబ సర్వే నిర్వహించేందుకు ప్రభుత్వ ఆదేశాలమేరకు జీఎస్‌డబ్ల్యూఎస్ గృహ డేటాబేస్‌లోఉన్న కుటుంబాలను 100శాతం సర్వేచేయడంతోపాటు అదనంగా ప్రభుత్వప్రయోజనాలు, సేవలను ముందస్తుగా అందించడానికి ఆర్టీజీఎస్ డేటా సర్వే ఉంచబడిన డేటా నాణ్యతమెరుగు పరచడానికి ఏకీకృత సర్వేపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందనీ డిప్యూటీ ఎంపిడిఓ రహీం తెలపారు. సచివాలయ సిబ్బందిపై పర్యేవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్న డిప్యూటీ ఎంపిడిఓ షేక్ మన్సూర్ మాట్లాడుతూ ఉదయం 10.45గంటలలోపు సచివాలయంలో ఉండాలనీ సాయంత్రం 5గంటలకు ఇండ్లకు వెళ్లాలన్నారు. ఎక్కడికి వెళ్లినా మూమెంట్ రిజిష్టర్‌లో రాయాలన్నారు. పగిడ్యాల మండల తరుపున గుంటూరులో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు ఫవర్‌పాయింట్‌తో ప్రజెంటేషన్ ద్వారా సిబ్బందికి సర్వేపై అవగాహన కల్పించారు. సర్వేలో అనుమానాలు వుంటే వాటినిక నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ నాగేంద్రకుమార్, మాస్టర్ ట్రైనర్ నెహ్రూనగర్ -2 సచివాలయం పంచాతీ కార్యదర్శి పిఎస్ చంద్రశేఖర్, పీఎస్‌లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, ఎఎన్ఎంలు, సర్వేర్లు, వీఆర్ఓలు సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది పాల్గొన్నారు.

## జ్వాలా వీరభద్రస్వామికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబరు 17, ప్రభాతవార్త :**



లోక కల్యాణం కొసం శ్రీశైలందేవస్థానంలో బుదువారంనాడు సాయంకాలం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి) విశేష పూజలను నిర్వహించబడ్డాయి. ఆలయ ప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పాశాస్త్ర పరిబాషలో ఈ స్వామికి ఆఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుదువారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అబిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## పిచ్చికుక్క సైరవిహారము 6మందికి గాయాలు

**నంద్యాల, డిసెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి :**



నంద్యాల పట్టనంలోని ముల్లాన్‌పేటలో పిచ్చికుక్క సైరవిహరము చేయడముతో మూడు సంవత్సరాల బాలుడికి తీవ్ర గాయలు అయ్యాయి. ఈకుక్క పిచ్చిది కావడముతో తల్లిదండ్రులు అందోళన చెందుతున్నారు. అలాగే మార్కెట్ ఈ కుక్క మరో 5మందిపై దాడి చేసి గాయపరిచింది.

## మానవసేవే మాధవ సేవ..

**– పూర్వ విద్యార్థులు జీవనజ్యోతి ఆశ్రమానికి చేయూత – స్నేహితులతో కలిసి సేవా కార్యక్రమాలను చేపట్టిన హాలహర్వి మండల పూర్వపు విద్యార్థులు**



**హొళగుంద, డిసెంబరు 17, ప్రభాతవార్త;** మానవసేవే మాధవ సేవ అని, ప్రతిఒక్కరూ సాటి మనిషికి సాయపడాలని 1993-94 హాలహర్వి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుకున్న ఎస్ఎస్‌సీ పూర్వ విద్యార్థులు ఆర్.రాజశేఖర్‌గౌడ్ హొళగుంద పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, హెచ్.రంగప్ప, విద్యుత్ ఏఈ తిప్పేస్వామి తదితరులు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆదోనిలోని జీవనజ్యోతి వృద్ధాశ్రమంలో నిరాశ్రయులైన వృద్ధులకు చేయూతను అందించే దిశగా వారికి నిత్యావసర సరుకులను, ఇనుప పెట్టెలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులు ఆర్.రాజశేఖర్‌గౌడ్, హొళగుంద పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, హెచ్.రంగప్ప, విద్యుత్ ఏఈ తిప్పేస్వామి తదితరులు కలిసి బుధవారం ఆదోని పట్టణంలోని ఆస్పరి రోడ్డులో ఉన్న జీవనజ్యోతి ఆశ్రమంలో వారికి తమవంతుగా సాయం అందించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. తమ బ్యాచ్ ద్వారా స్వచ్ఛందంగా సేవ చేయడం కోసం ఒక బ్యాంకు ఖాతాను ఓపెన్ చేసుకుని దాని నుంచి పేదలకు సాయం చేయాలన్న ఉద్దేశ్యంతో తమ స్నేహితులతో కలిసి గ్రూప్ క్రియేట్ చేయడం జరిగిందన్నారు. అవసరమైన మేర సాయం అందించాలన్న మంచి ఉద్దేశ్యంతో మా బ్యాచ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. గతంలో కూడా బాపురం గ్రామంలో తల్లిదండ్రులు లేని అభాగ్యులకు రూ.25 వేలు తమ స్నేహితుల్లోనే గంగావతికి చెందిన స్నేహితుడికి రూ.20 వేలు, మరొకరికి రూ.10 వేలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇలాగే పలు సేవా కార్యక్రమాలను చేపట్టాలనే మంచి ఆలోచనను ముందుకు సాగిపోతున్నామన్నారు. అలాగే భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్రమంలో హాలహర్వి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1993-94 బ్యాచ్ ఎస్ఎస్‌సీ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా టీడీపీ నూతన అధ్యక్షుడిని కలిసిన నాయకులు

**దేవనకొండ, డిసెంబరు 17, ప్రభాతవార్త ;**



కర్నూలు జిల్లా నూతన టీడీపీ జిల్లా అధ్యక్షుడు వహీద్‌హుసేన్‌ను బుధవారం ఈదులదేవరబండ నాయకులు సుభాష్, బడిగింజల రంగన్న కలిశారు. నూతన అధ్యక్షుడికి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన అధ్యక్షుడు వహీద్ హుసేన్ సారథ్యంలో గ్రామస్థాయిలో టీడీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా చూడాలని నూతన టీడీపీ జిల్లా అధ్యక్షుడు వారికి సూచించారు.

## రైలు నిలుపుదల కోసం ఢిల్లీ వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**మద్దికెర, డిసెంబరు 17, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన మద్దికెరలో కరోనా లాక్ డౌన్ సమయంలో నిలుపుదలను రద్దు చేసిన వాటిని యదావిధంగా రైలు నిలుపుదల చేయాలని ఢిల్లీలో ఎంపీ బస్తిపాటి నాగరాజును బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి విన్నవించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు రాఘవేంద్ర, రాజా కలిసి వినతి పత్రం అందించారు. రైలు నిలుపుదల కోసం రైల్వే మంత్రిని ఎంపీ కోరగా రైలు నిలుపుదలకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. త్వరలో మండల ప్రజల కల నెరవేరనుంది.

## పరుగు పందెంలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**మంత్రాలయం, డిసెంబరు 17, ప్రభాతవార్త;** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ విద్యార్థులు 10 కి.మీ., 5 కి.మీ. ల పరుగు పందెంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ అశోక్‌నాయక్ బుధవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు... ఈనెల 14న ఇండియన్ నేవీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరుగు పందెంలో సీనియర్ ఇంటర్ విద్యార్థి వీరేష్ 10 కి.మీ., అదేవిధంగా జూనియర్ ఇంటర్ విద్యార్థి దినేష్ 5 కి.మీ. పరుగు పందెంలో ఉత్తమ ప్రతిభ చూపి మెడల్స్ సాధించినట్లు పేర్కొన్నారు. ఇద్దరు విద్యార్థులను మోడల్ స్కూల్ సిబ్బంది ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నళిని, భాగ్యలక్ష్మి, సోమలింగం, సద్గురుడు, పీడీ ఉరుకుందప్ప తదితరులు పాల్గొన్నారు.




## సిఐటియు మహాసభల జయప్రదానికి ప్రతి కార్మికుడు కృషి చేయాలి




**కర్నూలు, డిసెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి :** ఈ నెల 31వ తేదీ నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగు అఖిలభారత సిఐటియు 18వ మహాసభలను విజయవంతం కొరకు ప్రతి కార్మికుడు కృషి చేయాల్సిన అవసరం ఉందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి అంజిబాబు అన్నారు. సిఐటియు మండల ఉపాధ్యక్షుడు చెన్నయ్య అధ్యక్షతన కార్మిక కర్షక భవన్ నందు సిఐటియు కర్నూలు మండల కమిటీ సమావేశంజరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు సిఐటియు జిల్లా కోశాధికారి యం గోపాల్, పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎప్పుడూ లేనంత పరిస్థితి కార్మికులు ఎదుర్కొంటున్నారని అటువంటి సమయంలో మన రాష్ట్రంలో సిఐటియు అఖిలభారత మహాసభలు మహాసభలు జరగడం మనకందరికీ గర్వకారణమని అన్నారు. మహాసభల జయవంతం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు భారతదేశంలో ఎప్పుడూ లేనంత పరిస్థితులు కార్మిక వర్గం ఎదుర్కొంటుందని అన్నారు. 130 సంవత్సరాల క్రితం సాధించుకున్న హక్కులు కూడా ఈరోజు నరేంద్ర మోడీ ప్రభుత్వం హరించి వేస్తుందని తెలిపారు. మహాసభల్లో దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించడం జరుగుతుందని అనేక రంగాలలో ఉన్న సమస్యల పైన చర్చించి తీర్మానాలు చేయడం జరుగుతుందని తీర్మానాలు అమలు కొరకు భవిష్యత్తులో మనమందరం కూడా కృషి చేయవలసిన అవసరం ఉంటుందని అన్నారు. జనవరి 4వ తేదీన భారీ బహిరంగ సభ జరుగుతుందని బహిరంగ సభకు కర్నూలు జిల్లా నుండి కూడా పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు మస్తాన్ లవన్న మధు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## పార్లపల్లి లో ఉచిత వైద్య శిబిరం

**ఎమ్మిగనూరు రూరల్, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**



పార్లపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని డాక్టర్ జి శిల్పా తెలియజేశారు. బుధవారం ఈ సందర్భంగా వైష్ణవి కళాశాల అధినేత జి.లింగప్ప, డాక్టర్ జి.శిల్పా మాట్లాడుతూ మండల పరిధిలోని పార్లపల్లి గ్రామంలో మంగళవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాని వైష్ణవి కళాశాల నర్సింగ్ విద్యార్థిని, విద్యార్థులతో కలిసి నిర్వహించారు. గ్రామ ప్రజలకు ఉచిత పరీక్షలు, ఉచిత ల్యాబ్ టెస్టులు నిర్వహించారు. చాలామంది ఒళ్ళు నొప్పులు, బిపి, షుగర్, థైరాయిడ్, వంటి వ్యాధులతో బాధపడుతున్నారని వాళ్లకు మెరుగైన వైద్యం కోసం ఎమ్మిగనూరుకు రెఫర్ చేశామని తెలిపారు. అలాగే ఉచిత మందులు పంపిణీ చేశామని తెలియజేశారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజల సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. గ్రామ ప్రజలు, పెద్దలు, ఉచిత వైద్య శిబిరం మా గ్రామంలో నిర్వహించడం చాలా సంతోషకరమని డాక్టర్ జి.శిల్పా కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ సభ్యులు తిప్పయ్య మృతి బాధాకరం..

**: నివాళులర్పించిన నరవ రమాకాంత్ రెడ్డి**

**పెద్దకడబూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యులు బోయ తిప్పయ్య మృతి బాధాకరమని టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం తిప్పయ్య మృత దేహానికి పూల మాలవేసి నివాళు లర్పించారు. మృతి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అప్పట్లో తాను కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు తిప్పయ్య కూడా కాంగ్రెస్ తరపున ఎంపిటిసిగా గెలుపొందారని తనతో సన్నిహితంగా ఉంటూ ప్రజలకు సేవ చేసేవాడని మంచి వ్యక్తిని కోల్పోయామని అతని కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని రమాకాంత్ రెడ్డి తెలిపారు.

## వైద్య కళాశాలల అభివృద్ధిని.. అడ్డుకుంటున్న వైసిపి

**: నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ విజయకుమార్**

**కర్నూల్ హాస్పిటల్, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**



వైసిపి కోటి సంతకాల సేకరణ ర్యాలీలు చేయడం అస్యాస్పందంగా ఉందని నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ విజయకుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీపీపీ విధానంపై కోటి సంతకాల సేకరణ, ర్యాలీలు చేయడం హాస్యాస్పందంగా ఉందని ఎన్నికల్లో వైసిపికి 11 సీట్లు ఎలా వచ్చాయో దానిపై కోటి సంతకాలు సేకరించాలని ఎదవా చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తుంటే ఓరవలేని వైకాపా నాయకులు అడుగడుగునా కుట్రలు చేస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని విమర్శించారు. ప్రజలను పక్కదోవ పట్టించే ప్రకటనలు చేస్తున్నారని అన్నారు.

## సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి: ఎపిటిఎఫ్..

**– ఎపిటిఎఫ్ కోసిగి మండల శాఖ ఎంపిక..**

**కోసిగి, డిసెంబరు 17, ప్రభాతవార్త :**



విద్యా రంగంలో ఎన్నో ఏళ్లుగా సేవలందించిన సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవా ్వలని కోసిగి మండల ఎపిటిఎఫ్ అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి నరసయ్యలు డిమాండ్ చేసారు. బుధవారం కోసిగి ఎపిటిఎఫ్ మండల శాఖను ఏకగ్రీవంగా ఎను ్నకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, నరసయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటను ఉపాధ్యాయులకు 30శాతం ఐఆర్‌ను ప్రకటించాలన్నారు. ముఖ్యంగా 12వ పే కమీషన్‌ను ఏర్పాటు చేసి సకాలం ఉపాధ్యాయులకు జీతాలను అందించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పదో తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా సెలవు దినాల్లో, పండుగ రోజుల్లో ప్రత్యేక తరగతులకు మినహాయింపు ఇవ్వాలనా ్నరు. అనంతరం ఎపిటిఎఫ్ (ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్) కోసిగి మండల శాఖను ఏకగ్రీవంగా ఎను ్నకున్నారు. ఇందుకు సంబందించి మండల శాఖ అధ్యక్షులుగా నాగరాజు (వందగల్లు), ప్రధాన కార్యదర్శిగా నరసయ్య (హిందూగర్ల్స్ స్కూల్), ఉపాధ్యక్షులుగా పులుసు రామకృష్ణ, శ్రీకృష్ణ, నరసింహులు, వెంకటేశులు, కార్యదర్శులుగా విజయ్, మల్లికార్జున నాగరాజు, నాగిరెడ్డి, సాయి చరణ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని నూతన అధ్యక్షులు, కార్యదర్శి నాగరాజు, నరసయ్యలు తెలిపారు.

## శ్రీ యోగి వేమారెడ్డి నిత్య అన్న సత్రం ఉపాధ్యక్షులుగా గడివేముల ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి నియామకం

**– ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి నియామకం పట్ల వైసీపీ నాయకులు హర్షం**



**గడివేముల, డిసెంబరు 17, ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానంలో శ్రీ యోగి వేమారెడ్డి నిత్య అన్నదాన సత్రంలో పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ పాలకవర్గ సమావేశంలో గడివేముల మండల జెడ్పీటీసీ ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డిని ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఆయనను ఎను ్నకోవడం పట్ల గడివేముల మండల వైసీపీ నాయకులు, ప్రజలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీ గడివేముల మండల కన్వీనర్ బొంతల మధుసూదన్‌గుప్తా మాట్లాడుతూ శ్రీ యోగి వేమారెడ్డి నిత్యన్న సత్రం ఉపాధ్యక్షులుగా ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్బంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే నాయకులు గని ప్రతాపరెడ్డి, బిలకలగూడూరు చంద్రశేఖర్‌రెడ్డి, బొల్లవరం భూపాల్‌రెడ్డి, దుర్వేసి బండపల్లి రమేష్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నందీశ్వర స్వామి వారికి పరోక్షసేవ

**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబరు 17, ప్రభాతవార్త :** త్రయేదశి సందర్బంగా నందీశ్వరస్వామివారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపారు. ప్రతీ మంగళవారం రోజున మరియు త్రయోదశిరోజులలో దేవస్థానసేవగా (సర్కారిసేవగా) ఈ కైంకర్యం జరిపించబడింది. భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కల్పించబడింది. బుదువారంనాడు మొత్తం 58 మంది భక్తులు పరోక్షసేవగా ఈ నందీశ్వరస్వామి విశేషపూజను జరుపుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, న్యూడిల్లీ కూడా భక్తులు ఈ విశేష పూజను నిర్వహించుకున్నారు. లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు, వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది. కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను చేసారు. నందీశ్వరస్వామివారికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతోనూ, శుద్ధ జలంతోనూ అబిషేకం నిర్వహించారు. నందీశ్వరస్వామివారికి అన్నభిషేకం, నూతన వస్త్ర సమర్పణ విశేషపుష్పార్చనలు చేసారు. నానబెట్టిన శనగలను స్వామివారికి సమర్పించడం జరిగింది. ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్ర పోన్ నంబర్లు 8333901351/52/53 లను సంప్రదించవచ్చును.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబరు 17, ప్రభాతవార్త :**



లోక కల్యాణం కొసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతి స్వామివారికి సంకటహరతి చవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించ బడుతున్నాయి. కాగా సా క్షిగణపతి స్వామివారికి పంచామృతాలతోనూ, ఫలు ఫలోదాకాలతోనూ, హరిద్రోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పర్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

# అంగన్వాడీ కార్యకర్తలకు 5జి ఫోన్లు పంపిణీ : ఎమ్మెల్యే పార్థసారథి

**ఆదోని డిసెంబర్ 17 ప్రభాతవార్త :**
ఆదోని మండలం సాదాపురం పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ మండల కార్యాలయములో సిడిపిఓ డిల్లీశ్వరి అధ్యక్షతన ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గొని ఆదోని మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలోని 229 మంది అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం ఉచితంగా అందచేసిన 5జి ఫోన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని స్త్రీలు చిన్నపిల్లల సంరక్షణ కోసం ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ కార్యకర్తలను, వారికి సహాయంగా ఉండడం కోసం ఆయాలను ఏర్పాటు చేసి మహిళా శిశు సంక్షేమాభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని అందులో మీరందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తున్నందుకు మీ అందరికీ అభినందనలు తెలియచేస్తున్నానని ఎమ్మెల్యే పార్థసారథి తెలిపారు. అంతేకాకుండా వికసిత భారత్ 2047 లక్ష్యం నెరవేరాలంటే సంపూర్ణ ఆరోగ్యవంతమైన సంతానం అవసరం ఉంది కాబట్టే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలింతలకు, పుట్టిన శిశువులకు బలవర్థకమైన ఆహారాన్ని కూడా అందచేస్తున్నాయని కాబట్టి గర్భవతులు, బాలింతలు,



శిశువులు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఆహారాన్ని తీసుకుని మీరు మీ కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలని మహిళలకు సూచించారు. అంతేకాకుండా మన ఆదోని తాలూకాలో చిన్న చిన్న ఆడబిడ్డలకు బాల్యవివాహాలు ఎక్కువగా చేస్తున్నారని శారీరకంగా మానసికంగా దృఢంగా లేని వయసులో పెళ్ళిళ్ళు చేయడం వల్ల వారికి పుట్టే పిల్లలు బలహీనమైన అనారోగ్యకరమైన సంతానం కలుగుతుందని అందువల్ల వికసిత భారత్ లక్ష్యం కుంటు పడుతుందని వివరించారు. వీటన్నింటికి మూలకారణం చదువులేకపోవడమేనని కనుక ప్రభుత్వాలు పిల్లల చదువులకోసం, పిల్లల ఆరోగ్యము కోసం వివిధ పథకాలను అందిస్తున్నాయి కాబట్టి ప్రతిఒక్కరూ పిల్లల్ని బాగా చదివించి వారికి శారీరక మానసిక స్థైర్యం వచ్చిన తర్వాత వివాహాలు చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం సిడిపిఓ డిల్లీశ్వరి మరియు అంగన్వాడీ సూపర్ వైజర్లు అందరూ కలిసి అంగన్వాడీ సెంటర్లకు చాలా చోట్ల సొంత భవనాలు లేవని అలాగే వేతనాలు పెంచాలని కోరుతూ విజ్ఞప్తి చేశారు. తప్పకుండా మీ సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళతానని ఎమ్మెల్యే పార్థసారథి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరి, కౌన్సిలర్లు ఎవి సురేష్, చిన్న, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు కునిగిరి నీలకంఠ, అసెంబ్లీ కో కన్వీనర్ నాగరాజు గౌడ్, బిజెపి జిల్లా మాజీ ప్రధానకార్యదర్శి ఉపేంద్ర, ఉశేనప్ప యాదవ్, మధుసూదన శర్మ మొదలైన వారు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి సైన్స్‌ఫెయిర్‌కు ఎంపికైన.. గురుకులం విద్యార్థినీలు

**పగిడ్యాల, డిశంబరు 17, ప్రభాతవార్త :**
జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌కు పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్దఉన్న అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో 9వతకగతి చదవుతున్న ప్రీతి, లాస్యలు ఎంపికైనట్లు మండల విద్యాశాఖాధికారులు -1, పి.సుభాన్, -2 యర్రం మురళీమోహన్‌రెడ్డిలు తెలిపారు. మండల స్థాయిలో సైన్స్ ఫెయిర్ స్థానిక ఏపి మోడల్‌స్కూల్‌లో బుధవారం నిర్వహించారు. 7 ఉన్నతపాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రదర్శనలో సూక్ష్మదర్శిని, స్ర్పకేజి, క్యాలిఫర్స్, టెలిస్కోప్, పెరిస్కోప్, థర్మామీటర్, మొదలగు వంటివి సైన్స్ ఫెయిర్ ప్రధర్శనలో పెట్టారు. అయితే వేస్ట్‌మెటీరియల్ ద్వారా విద్యుత్‌శ్చక్తి ఉత్పాదన ఎగ్జిమిషన్‌లో ప్రీతి, లాస్యలు ప్రదర్శించారు. ఇంట్లో, పరిసరాలలో ఉన్న తడిచెత్త, పొడిచెత్త (వేస్టుమెటీరియల్) ద్వారా బాయిలింగ్‌చేసి మెకానికల్ ఎనర్జీద్వారా దర్భన్స్‌తిప్పి విద్యుత్ ఉత్పాదన ఎలా జరుగుతుందో చేసి చూపించి వివరించారు. మండల స్థాయిలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో ప్రథమస్థానంలో నిలిచిన ప్రీతి, లాస్యలు జిల్లాస్థాయిలో నిర్వహించే సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైన ప్రీతి, లాస్యలను



ఎంఈఓలు పి.సుభాన్, యర్రం మురళీమోహన్‌రెడ్డి, గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ, ఏపి మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ మల్లికార్జున రెడ్డి, గురుకులం బాలికల పాఠశాల గణితం ఉపాధ్యాయులు కృష్ణుడు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు. సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

# ముచ్చటగా మూడవ సారి జిల్లా ప్రదాన కార్యదర్శిపదవి

**నంద్యాల, డిశంబరు 17, ప్రభాతవార్తప్రతినిధి :**



తెలుగు దేశం పార్టి సంతస్థాగత ఎన్నికలో బాగంగా జిల్లా కమిటిలను అప్పిగించగా ముచ్చటగ మూడవ సారి కూడా యన్‌యండి పిరోజ్‌ను కార్యదర్శి పోసుప్ట వరించింది. రాష్ట్ర తెలుగు దేవం పార్టి జిల్లా కమిటిని ఎన్నికలను గత మూడు రోజుల నుండి ఏర్పాటు చేస్తుంది. అయితే ఒక కుటుంబము ఒకరికే పదవి అనే సిద్దాంతము నేటికవ పాటిస్తుంది. అందులో బాగంగనే యన్‌యండ ఇఫిరోజ్‌కు జిల్లా అద్యక్ష పదవి చేజారింది తండ్రి రాష్ట్ర మంత్రిగా ఉండటముతో కుమారికి కూడా క్యాబెనెట్ హోదా కలిసిన పదవి ఎలా ఇస్తారని తెలుస్తోంది,. చిన్న పొరపాటుకు జిల్లా అద్యక్ష పదివి చేజారిందని చెప్పారు. అందుకే ముచ్చటగా మూడవ సారి కూడా కార్యదర్శి పదవితో పరిపెట్టుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయి.

# ఆదోని జిల్లా సాధన కోసం బిజేపి అధినాయకత్వం దృష్టికి తీసుకెళుతాం

**- బీజేపి మీడియా సెల్ రాష్ట్ర కో..కన్వీనర్ టి.అంబన్న**



**ఆలూరు, డిసెంబరు 17, ప్రభాతవార్త:**
వెనుబడిన పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలటే ఆదోనిని జిల్లాగా చేయాలంటూ బీజేపి అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్తానని బీజేపీ మీడియా సెల్ రాష్ట్రట కో-కన్వీనర్ తెలుగు అంబన్న తెలిపారు. బుధవారం ఆలూరులో జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలకు ఏపియుధభూ ్యజే నాయకులు దీక్ష చేపట్టారు. వారికి ఆయన సంఘీబావం తెలిపారు. జిల్లా అయితేనే ఆదోని పరిధిలోని 5 నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఇందు కోసం పార్టీలకు అతీతంగా అందరూ దీక్షలో పాల్గొని జిల్లా సాధన కోసం మద్దతు ఇవ్వాలన్నారు, జిల్లా సాధన కోసం జర్నలిస్టులు ముందుకు రావడం హార్షణీయమన్నారు. జిల్లా అయితే పాలన సౌలభ్యంతో పాటు అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని, ఇందు కోసం బీజేపీ మద్దతతు పూర్తిస్థాయిలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవీంద్రరావు, తిమ్మప్ప, మాజీ జడ్పీటిసి రాంభీం నాయుడు, జేఏసీ నాయకులు భూపేష్, కత్తి రామాంజనేయులు, చంద్రకాంత్‌రెడ్డి, కోట్టాల రాజు, జర్నలిస్టు నాయకులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు అర్బన్ సీఐగా.. బాధ్యతలు

**శాంతిభద్రతలపై ప్రత్యేక ఉంచడమే లక్ష్యం: మహేశ్వర్‌రెడ్డి**

**ఆత్మకూరు డిసెంబర్17 ప్రభాతవార్త:**



జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖలో బదిలీలు జరుగుతున్న నేపథ్యంలో ఆత్మకూరు అర్బన్ సీఐ రాము స్థానంలో సీఐగా బుధవారం ఆత్మకూరు స్థానిక పోలీస్ స్టేషన్లో ఓ. మహేశ్వర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా అర్బన్ సీఐ మాట్లాడుతూ.. ఆత్మకూరు అర్బన్ పరిధిలో శాంతిభద్రతలపై కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసి ప్రజలకు ఫిర్యాదుదారులకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యం అని కొనియాడారు అసాంఘిక శక్తులకు కొమ్ముగాసే అక్రమార్కులపై ప్రత్యేక నిగా ఉంచి శాంతిభద్రతలే లక్ష్యంగా విధి నిర్వహణలో ముందుకు వెళ్తామని వివరించారు ఆత్మకూరు అర్బన్ సీఐగా బాధ్యతలు స్వీకరించడంతో పలువురు ప్రముఖులు సీఐ కి పూలమాలలతో శాలువలతో ఘన స్వాగతం పలికారు

# రైలు కింద పడి వ్యక్తి మృతి

**మంత్రాలయం, డిసెంబరు 17, ప్రభాతవార్త;**
మండల పరిధిలోని తుంగభద్ర రైలే ్వస్టేషన్‌లో రైలు నుంచి కింద పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ శివరాం తెలిపిన వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లా షహపూర్ గ్రామానికి చెందిన దేవేంద్ర(60) అనే వ్యక్తి బెంగళూరు పట్టణం నుంచి మంత్రాలయంకు రైలులో బయలుదేరాడు. అయితే సదరు వ్యక్తి రైలు నుంచి తుంగభద్ర రైలే ్వస్టేషన్‌లో దిగాల్సి ఉండగా ఆ సమయంలో నిద్రపోయాడు. రైలు బయలుదేరిన సమయంలో వ్యక్తికి మెలుకువ రావడంతో అప్పటికే రైలు కదిలింది. రైలు కదిలిన సమయంలో వ్యక్తి దిగడానికి ప్రయత్నం చేశాడు. వ్యక్తి రైలు దిగే సమయంలో కింద పడ్డాడు. ఈ ఘటనలో వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడు. మెరుగైన వైద్య నిమిత్తం వ్యక్తిని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ్వ పోలీసులు తెలిపారు.



# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి అడ్డులేదు : ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్

**తుగ్గలి, డిసెంబరు 17, ప్రభాతవార్త:**
కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేక పోవడంతో పాటు అభివృద్ధికి అడ్డు, సుపరిపాలనకు పోటీ కూడా లేదని పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యామ్‌కుమార్ అన్నారు. బుధవారం మారెళ్ళ.. బొందిమడుగులలో రూ.49.50 లక్షలతో నిర్మించిన నూతన బ్రిడ్జి, రూ.9 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే శ్యామ్‌కుమార్చ్ స్తానిక టిడిపి నాయకులు ప్రతాప్‌యాదవ్, మారెళ్ళ సొసైటి డైరెక్టర్ మోహన్‌బాబు, టిడిపి మద్దతుదారుడు ఎమ్మార్పీఎస్ రార్రష్ట వర్కింగ్ ప్రసిడెంట్ బొందిమడుగుల టి.ఎం.రమేష్ మాదిగ, వడ్డే రంగస్వామి లతో కలిసి అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరయిన ఎమ్మెల్యే స్తానిక టిడిపి నాయకులు బైక్ ర్యాలీగా వెళ్ళి అపురూప ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి సత్కారించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబు రెండేళ్ళ కాలంలో అభివృద్ధి సంక్షేమంతో కూడిన సుపరిపాలన అంధించారన్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా



గ్రామాల్లో బీటి, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గోకులం షెడ్లు నిర్మిస్తూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామని, త్వరలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం ఉడుతామని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్దిని ఊచి వైసిపినేతలకు నిద్రపట్టక ఓదో రకంగా బురదజల్లే కార్యక్రమాలు చేపడుతున్నారని విమర్శించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా భవిషత్‌కు బాటలు వేసేలా తొలి రోజు నుండే సి.ఎం.చంద్రబాబు శ్రమిస్తున్నారన ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.డీ.ఈ. ఆదిశేషయ్య, ఏఈ వెంకటేశ్వర్లు, కాంట్రాక్టర్ దశరథరామిరెడ్డి, మారెళ్ళ సొసైటి చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఏపి ట్రిబ్యునల్ అడ్వైజర్ కమిటీ సభుడు వెంకటపతి, టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు, ఉపాధ్యాక్షుడు వెంకట్రాముడుచౌదరి, ఎద్దులదొడ్డి శ్రీనివాసగౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సంఘాలకృష్ణ, లింగనేనిదొడ్డి దేవేంద్ర, మాజీ సర్పంచ్ మసాలా శ్రీను, రంగనాథ్‌రెడ్డి, వెంకట్రాముడు చౌదరి, డీలర్ రవి, మహేష్‌గౌడ్ తో పాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్‌సీసీ ద్వారా అవకాశాలను.. అందిపుచ్చుకోవాలి

**- ఎన్‌సీసీ కర్నూలు గ్రూప్ కమాండర్ కల్నల్ అలోక్‌త్రిపాఠి పిలుపు**

**ఆదోనిటౌన్, డిసెంబరు 17, ప్రభాతవార్త :**
ఎన్‌సీసీ ద్వారా అవకాశాలను అంది పుచ్చుకోవాలని ఎన్‌సీసీ కర్నూలు గ్రూప్ కమాండర్ కల్నల్ అలోక్‌త్రిపాఠి అన్నారు. బుధవారం పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్‌ను ఆయన సందర్శించారు. ఎన్‌సీసీ రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ యువత లో ఉన్నత వ్యక్తిత్వం, క్రమశిక్షణ, నాయకత్వం, సాహసం, సేవా గుణాలను పెంపొందించాలనే ఉద్దేశ్యంతో నేషనల్ కాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ)ని ఏర్పాటు చేశారన్నారు. ఎన్‌సీసీ విద్యార్థులు దేశం పట్ల దేశభక్తిని,



సేవా భావాన్ని కలిగి ఉండాలన్నారు. ఎన్‌సీసీ ద్వారా ఉన్నత విద్యా అవకాశాల్లో అలాగే ఉద్యోగ అవకాశల్లో రిజర్వేషన్‌ను ఉపయోగించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. సమాజంలో ఎదురయ్యే సవాళ్లను ఆత్మ విశ్వాసంతో ఎదుర్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఆడం ఆఫీసర్ కెప్టెన్ భీమన్య, అరుణ్, కల్నల్ శ్రీప్రియ, ఇన్‌చార్జి హెచ్‌ఎం జాన్‌విక్టర్ రాజు, అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్ అనిల్‌కుమార్, ఎన్‌సీసీ కేర్ ఆఫీసర్ సురేష్‌కుమార్, ఉపాధ్యాయులు గుర్రప్ప, పరిమల, గురుప్రసాద్, అమీన్ పాల్గొన్నారు.

# పన్ను ఎగవేతదారులకు.. రెడ్ నోటిసులు..!

**: అప్పటికీ చెల్లించకపోతే మున్సిపల్ సేవలు కట్..**
**: రెవెన్యూ, అడ్మిన్ సిబ్బందితో కమిషనర్**
**: మొండి బకాయిదారులపై ప్రత్యేక ఫోకస్..**

**కర్నూలు డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి :**
నగరంలో పన్ను ఎగవేతదారులకు, దీర్ఘకాలిక పెండింగ్లతో ఉన్న పన్నుదారులకు రెడ్ నోటీసులు జారీ చేసి వసూళ్లను వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ రెవెన్యూ విభాగ అధికారులకు ఆదేశించారు. బుధవారం ఆయన ఆర్వోలు, ఆర్ఐలు, నోడల్ అధికారులు, అడ్మిన్‌లతో



టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. టాప్-20 మొండి బకాయిదారులపై తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. ఈ నెలాఖరులోగా మొండి బకాయిలను సమన్వ యంతో రాబట్టాలని, ప్రగతి పన్నుల ఆవశ్యకతను ప్రజలకు స్పష్టంగా వివరించాలని సూచించారు. ప్రతి పన్ను ఎగవేతదారుడికి, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పన్నుదారులకు ముందుగా రెడ్ నోటిసులు ఇవ్వాలని, అయినప్పటికీ స్పందించకపోతే మున్సిపల్ సేవలను నిలిపివేయాల్సి వస్తుందని కమిషనర్ స్పష్టం చేశారు. ఆస్తి పన్ను మాత్రమే కాక తాగునీటి కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ బకాయిలు వంటి అన్ని వసూళ్లపై నోడల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రతి వార్డులో రోజువారీ వసూళ్ల పురోగతిని మానిటర్ చేయాలని, లక్ష్యాలు నెరవేర్చడంలో ఎటువంటి నిర్లక్ష్యానికీ తావులేదని హెచ్చరించారు. టెలికాన్ఫరెన్స్‌లో ఆర్వోలు జునైద్, స్వర్ణలత, వాజీద్, ఆర్ఐలు, నోడల్ అధికారులు, అడ్మిన్లు పాల్గొన్నారు.

# ఛీ..ఛీ.. ఆంజనేయ..!

**: క్రీడా మైదానంలో విద్యార్థుల ముందే మూత్రవిసర్జన స్వచ్ఛాంధ్ర ఇదేనా..?**
**: మండి పడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు**



**ఎమ్మిగనూరు క్రైం, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**
మానవాళికి తిండీ నీరూ ఎంత అవసరమో, చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉండటమూ అంతే ముఖ్యం. ఇంటి చుట్టూ చెత్త, మురికి చేరితే అంటు వ్యాధులకు దారి తీసి, అనారోగ్య సమస్యలకు కారణమవుతుంది. వాటి నుంచి బయటపడేందుకు డబ్బు వెచ్చించాలి. రెక్కాడితే గానీ డొక్కాడని వారు పనులకు వెళ్ళలేక ఆర్థికంగా ఇబ్బందులకు లోనవుతారు. అందుకే మనం ఇంటినీ పరిసరాలనూ పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే స్వచ్ఛాంధ్ర సాధ్యమవుతుందని, స్వచ్ఛాంధ్ర ద్వారానే స్వర్ణాంధ్ర సాకారం అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఆనంద, ఆరోగ్య, ఆర్థిక ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించుకోవడం ప్రతి పౌరుని బాధ్యత. అయితే ఎమ్మిగనూరు పట్టణంలో మాత్రం అది అమలు కావడం లేదనే చెప్పాలి.. ఎందుకంటేఉపాధ్యాయుడు బదిలీపై వేరే స్కూల్‌కు వెళ్తుంటే.. విద్యార్థులంతా వెళ్లొద్దంటూ అడ్డుపడి, కన్నీళ్లు పెట్టుకున్న ఘటనలు ఎన్నో. ఇది ఆ ఉపాధ్యాయుడిపై పిల్లలకు ఉన్న అభిమానం, ప్రేమను చాటిచెప్తున్నాయి. కానీ, దీనికి విరుద్ధంగా కొందరు టీచర్లు ప్రవర్తిస్తే.. దాన్ని సరిచేయడం మండల విద్యాశాఖ అధికారి భాధ్యత.. మరి ఆ అధికారే గాడి తప్పితే.. భారతీయ సమాజం గురువుకు విశిష్టమైన స్థానం ఇచ్చింది. గురువును త్రిమూర్తి స్వరూపంగా పోల్చి.. తల్లిదండ్రుల తర్వాత స్థానం కట్టబెట్టింది. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి.. వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యతను ఉపాధ్యాయులపైనే పెట్టింది. వారి భవిష్యత్తును బంగారుమయం చేసి



గురుతన బాధ్యత వారిపైనే ఉంది. కానీ, కొందరు ఉపాధ్యాయ వృత్తికే కళంకం తీసుకొచ్చేలా నీచంగా ప్రవర్తిస్తున్న సంఘటనలు చూస్తూనే ఉన్నాం. చెడుమార్గంలో ప్రవర్తిస్తే విద్యార్థులను దండించి.. దారిలో పెట్టాల్సిన టీచర్లే గాడితప్పుతున్నారు. ఇక్కడ గాడి తప్పింది మాత్రం టీచర్లు కాదు.. టీచర్ తో కలసి ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మూత్రవిసర్జన చేసిన మండల విద్యాశాఖ అధికారిది. బుధవారం సాయంత్రం మండల విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయుడు కలిసి క్రీడా మైదానం కు వచ్చారు. క్రీడా మైదానంలో వందల సంఖ్యలో విద్యార్థులు, విద్యార్థినీలు క్రికెట్, పరుగు పందెం తదితర ఆటలు ఆడుకుంటున్నారు. అయితే విద్యార్థినీలు ఉన్నారన్న కనీస జ్ఞానం లేకుండా మండల విద్యాశాఖ అధికారి బహిరంగంగా మూత్రవిసర్జన చేయడంతో పలువురు చాలా విమర్శలు చేస్తున్నారు. చాలామంది క్రీడాకారులు ఆ విద్యాశాఖ అధికారి మూత్రవిసర్జన చేసిన తీరు పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా బయట నుంచి వచ్చి మూత్రవిసర్జన చేస్తే దండిచాల్సిన అధికారే ఇలాంటి పనులు చేస్తే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇక విలువలు ఎక్కడి నుంచి వస్తాయి..? స్వచ్ఛాంధ్ర ఏలా తయారవుతుంది అంటూ విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు తల్లిదండ్రులు మండిపడుతున్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి ఇలాంటి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు. ఈ విషయం పై జిల్లా విద్యాశాఖ అధికారికి ఫోన్ చేస్తే ఆయన స్పందించలేదు.

# మైపర్ లో ఘనంగా ముగిసిన ఉద్భవ్ 2025



**కర్నూలు విద్య డిసెంబర్ 17 ప్రభాతవార్త :**
కర్నూల్ నగరంలోని ఏ క్యాంపు నందు మైపర్ ఫార్మసీ కళాశాల యందు ఈరోజు ఉద్భవ్ ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నిన్న ఈరోజు నిర్వహించిన వివిధ స్పోర్ట్స్ మరియు కల్చరల్ లో గెలుపొందిన విద్యార్థులకు ట్రోఫీలు మరియు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది . ఈ సందర్భంగా క్రికెట్ వాలీబాల్, కబడ్డీ తదితర ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలందు పాల్గొని వాళ్ళ యొక్క టాలెంట్ను నిరూపించుకున్నందుకు ఎంతో సంతోషం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ స్టెల్లా సతీష్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రాజ్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కాసర్ల సురేష్, భాస్కర్ ఇతర అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది ఇతర కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు కబడ్డీలో బాయ్స్ లో విన్నర్ ప్రభాస్ ఫార్మసీ కాలేజ్ , మై పర్ విద్యార్థులు రన్నర్స్, బ్యాడ్మింటన్ గర్ల్స్ విన్నర్ క్రియేటివ్ ఎడ్యుకేషన్ సొసైటీ, బ్యాట్మెంటన్ ర గర్ల్స్ రన్నర్స్ పుల్లారెడ్డి పాలిటెక్నిక్ కళాశాల, వాలీబాల్ విన్నర్స్ మై పర్, వాలీబాల్ రన్నర్స్ శీబిఃశీ మార్కాపూర్. క్రికెట్ బాయ్స్ విన్నర్ మై పర్, రన్నర్ శామ్యూల్ జార్జ్ ఫార్మసీ కాలేజ్ మార్కాపూర్.

# ఫీల్డ్ సిబ్బందితో సర్దుబాటు చేయాలి

**: గతంలో జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయాలి**



**కర్నూలు, హాస్పిటల్ డిసెంబర్ 17 : ప్రభాతవార్త**
ఆంధ్రాప్రదేశ్ గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా డీఎంహెచ్ఓ ని స్టాఫ్ నర్సులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్టాఫ్ నర్సులు లీవ్స్ తీసుకున్నప్పుడు ఆసుపత్రుల పనితీరు ప్రభావితమవకుండా ఫీల్డ్ సిబ్బందితో సర్దుబాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇదే అంశంపై గతంలో జిల్లా వైద్యాధికారి జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని కోరారు. అలాగే ఆసుపత్రుల్లో భద్రత దృష్ట్యా నైట్ టైమ్‌లో వాచ్‌మన్‌ను తప్పనిసరిగా నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై సానుకూల నిర్ణయం తీసుకొని, స్టాఫ్ నర్సులకు న్యాయం చేయాలని అసోసియేషన్ నాయకులు కోరారు.

# జిల్లాలో 8మంది సబ్‌ఇంస్పెక్టర్లు బదలీలు

**నంద్యాల, డిశంబరు 17, ప్రభాతవార్తప్రతినిధి :**
నంద్యాలజిల్లాలో వివద పోలీసు స్టేషన్‌ల్లో పని చేస్తున్న 8మంది యస్ఐలను బదలీ చేశారు. అందులో బాగంగా అనీల్‌కుమారు నంద్యాల విఅర్‌నుండి టాస్‌పోస్టుకు, అలాగే విఅర్‌లో ఉన్న ధనుంజ యలును జలదుర్గంకు, బదలీ చేశారు. అలాగే విఅర్‌లో ఉన్న జి.శ్రీకాంత్‌ను దొర్నిపాడు స్టేషన్‌కు , విఅర్‌లో ఉన్న మణికంఠను బ్రాహణకొట్కూరుకు, పి.నాగార్జునను జలదుర్గం నుండి ప్యాపిలి స్టేషన్‌కు నందివర్గంలో ఉన్న బిటి.వెంటకసుబ్బయ్యను నంద్యాల విఅర్‌కు, ప్యాపిలిలో ఉన్న మదుసూదన్‌ను అళ్లగడ్డ స్టేషన్‌కు వి.జయప్పను అళ్లగడ్డనుండి రుద్రవరము స్టేషన్‌కు బదలీ చేశారు. అలాగే డి.వెంకటనారాయణ అత్యకూరు నుండి పాములపాడు పియస్‌కు, పి.తిరుపాలు బండిఅత్మకూరు నుండి అత్మకూరు పియస్‌కు .బివి.సుబ్బారెడ్డి శ్రీశైలం2నుండి శ్రీశైలం ఒకటికి బదలీ చేశారు.

# మూడు గడ్డివాములు దగ్ధం..!

**- రూ. లక్ష నష్టం**

**హాలహర్వి, డిసెంబరు 17, ప్రభాతవార్త;**
మండల పరిధిలోని బాపురం గ్రామంలో చిన్న బసప్ప అనే రైతుకు సంబంధించి మూడు గడ్డివాములు మంగళవారం అర్ధరాత్రి దగ్ధమయ్యాయి. బాధితా రైతు చిన్నబసప్ప మాట్లాడుతూ మంగళవారం అందరూ నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి తమ గడ్డివాములకు ఆకస్మికంగా మంటలు వ్యాపించాయి. చుట్టుపక్కల వారు కేకలు వేయడంతో వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా ప్రయోజనం లేకుండా పోయిందని రైతు వాపోయాడు. ఆలూరు అగ్నిమాపక సిబ్బంది వచ్చే సరికి గడ్డివాములు కాలి బూడిదయ్యాయి. రూ.లక్ష ఖర్చు పెట్టి పశువుల మేత కోసం వరిగడ్డిని తెచ్చుకున్నామని రైతు బోరున విలపించాడు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

